

జమ్మికుంట: పట్టణంలో ఫర్టిలైజర్స్ షాపులో ప్రచారం చేస్తున్న కౌశిక్‌రెడ్డి సోదరుడు ప్రతీక్‌రెడ్డి తదితరులు



హుజూరాబాద్‌టౌన్: 21వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్, కౌన్సిలర్ మంద ఉమాదేవి, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు



జమ్మికుంట: గుల్జార్ మసీద్ సమీపంలో ముస్లింలను ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు

# ప్రచార హోరు... బీఆర్ఎస్ జోరు

**ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా గడప గడపకూ నాయకులు, కార్యకర్తలు • కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి**

జమ్మికుంట, నవంబర్ 24: ఎన్నికలు సమీపిస్తుండడంతో జమ్మికుంట మండలంలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ పరిధిలోని 30 వార్డుల్లో ప్రచారంలో బీఆర్‌ఎస్ జోరు పెంచింది. పట్టణంలో ఇంటింటికీ వెళ్తున్న గులాబీ పార్టీ క్యాడర్, తమ ప్రభుత్వం పదేళ్లలో చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్నది. పార్టీ అభ్యర్థిని పాడి కౌశిక్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిస్తున్నది. 30వ వార్డులో కౌన్సిలర్ మద్ది లావణ్య, వార్డు అధ్యక్షుడు సమ్మెట సదానందం ఆధ్వర్యంలో పాడి కౌశిక్‌రెడ్డి సోదరుడు ప్రతీక్‌రెడ్డి దంపతులు ప్రచారం చేశారు. ఫర్టిలైజర్స్ ఏరియా, కొండూరు కాంప్లెక్స్‌లను కలియతిరిగారు. ఓటు అభ్యర్థించారు. అలాగే. స్థానిక గుల్జార్ మసీద్ సమీపంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నాయకులు ముస్లింలను కలిశారు. బీఆర్‌ఎస్‌కు మద్దతు పలుకాలని, కౌశిక్‌రెడ్డి గెలిపించుకుందామని విజ్ఞప్తి చేశారు. 13వ వార్డులో కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్, బీఆర్‌ఎస్వీ పట్టణాధ్యక్షుడు కొమ్ము నరేశ్ ఆధ్వర్యంలో ఆబాది జమ్మికుంట, 18వ వార్డు కొత్తపల్లిలో బొద్దుల అరుణ-రవీందర్, 20వ వార్డు కొత్తపల్లి ఏరియాలో దేశిని రాధ-సదానందం ప్రచారం నిర్వహించారు. ఆయా ప్రచార కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ పట్టణశాఖ అధ్యక్షుడు టంగుటూరి రాజ్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ పోడేటి రామస్వామి పాల్గొన్నారు.

**ఇల్లందకుంటలో..**

ఇల్లందకుంట, నవంబర్ 24: మండలంలోని శ్రీరాంపల్లి, కనగర్తి, మర్రివాణిపల్లి, టేకుర్తి, మల్లన్నపల్లి, వంతడుపుల, బుజూనూర్, సీతంపేట, వాగొడ్డురామన్నపల్లి, మల్యాల, ఇల్లందకుంట తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి పాడి కౌశిక్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్లు కందాల కొమురెల్లి, ఉడుత వీరస్వామి, సర్పంచులు రాజిరెడ్డి, వనమాల, మానసామహేందర్, అరుణాసదానందం, మొగిలి, రాజు, ఎంపీటీసీ విజయకుమార్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు కందాల విక్రమ్, నాయకులు రావుల ఎల్లయ్య, రాంరెడ్డి, కౌశిక్, అభిలాష్, వాసు, రాజబాబు, రమేశ్ పాల్గొన్నారు.

**వీణవంకలో..**

వీణవంక, నవంబర్ 24: మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ ప్రచారం జోరుగా సాగింది. వల్భాపూర్‌లో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, మల్లారెడ్డిపల్లిలో ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి, వీణవంకలో పాడి కార్తీక్‌రెడ్డి, ఆయా గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్లు కామిడి కావ్య-శ్రీనివాస్‌రెడ్డి, రాములు, సీహెచ్ శ్రీనివాస్‌రెడ్డి, సమ్మిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నాయకులు వెంకటరాజం, రాజేందర్‌రెడ్డి, అందె కుమార్, జీడి తిరుపతి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**హుజూరాబాద్ మండలంలో..**

హుజూరాబాద్ రూరల్, నవంబర్ 24: తుమ్మనపల్లి, సిర్సపల్లి, పెద్దపాపయ్యపల్లితో పాటు పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పాడి కౌశిక్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సర్పంచులు గూడూరి ప్రతాప్‌రెడ్డి, సువర్ణాల సునయానం, పోరెడ్డి రజిత-దయాకర్ రెడ్డి, ఎంపీటీసీలు రాధమ్మ, శిరీష, సింగిల్‌విండో అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, గ్రామాధ్యక్షుడు మాధవ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, రాజు, మిడిదొడ్డి సురేశ్, గొడిశాల రాజయ్య, బొందయ్యతో పాటు తదితరులు ఉన్నారు.



ఆబాది జమ్మికుంటలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



ఇల్లందకుంట: ప్రచారం చేస్తున్న పీఏసీఎస్ వైస్ చైర్మన్, ఎంపీటీసీ, నాయకులు

## ‘పాడి’ గెలుపు.. అభివృద్ధికి మలుపు

**• బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి**

హుజూరాబాద్‌టౌన్, నవంబర్ 24: గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే పాడి కౌశిక్‌రెడ్డిని గెలిపిస్తే హుజూరాబాద్ అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 1, 2, 3, 5, 6, 7, 12, 13, 18, 21, 28వ వార్డుల్లో కౌన్సిలర్ల ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. 7వ వార్డులో జరిగిన ప్రచారంలో పెద్దిరెడ్డి పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి కారుకు ఓటేయాలని ప్రచారం చేశారు. ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు బాషవేని వనితాకుమార్, బర్మావత్ యాదగిరి, మక్కపెల్లి కుమార్, అపరాజ ముత్యంరాజు, తొగరు సదానందం, కొండ్ర జీవితానరేశ్, ప్రతాప మంజులాకృష్ణ, గనిశెట్టి ఉమామహేశ్వర్, మంద ఉమాదేవీరమేశ్ పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధికాశ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని మసీద్‌ల వద్ద ముస్లింలను ఓటు అభ్యర్థించారు. ప్రచారంలో కౌన్సిలర్లు, ఆయా వార్డుల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



7వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి, పట్టణాధ్యక్షుడు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నిర్మల

## పతికి మద్దతుగా సతీమణి ప్రచారం



కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న కౌశిక్‌రెడ్డి సతీమణి శాలిని

హుజూరాబాద్‌టౌన్, నవంబర్ 24: ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి ఓటేసి గెలిపించి ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన సతీమణి శాలిని శుక్రవారం పట్టణంలోని కూరగాయల మార్కెట్ ఏరియాలో ప్రజలను అభ్యర్థించారు. దీంతో అక్కడి ప్రజలంతా ఆమెకు మద్దతు పలుకుతూ, తప్పక ఓటేస్తామని హామీ ఇచ్చారు. ప్రచారంలో కౌశిక్‌రెడ్డి చిన్నమ్మ కే భారతి, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్లు కల్లెపల్లి రమాదేవి, కేసిరెడ్డి లావణ్య, మారపెల్లి సుశీల, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు గొడిశాల పావని, తులసి లక్ష్మణమూర్తి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



వీణవంక: దేశాయిపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



వీణవంక: వల్భాపూర్‌లో ..



హుజూరాబాద్ రూరల్: సిర్సపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## కౌశిక్‌రెడ్డి గెలువాలని తిరుమలలో ప్రత్యేక పూజలు

హుజూరాబాద్‌టౌన్, నవంబర్ 24: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడంతోపాటు హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి గెలవాలని పట్టణానికి చెందిన పార్టీ నాయకుడు కోనేటి రమేశ్ గురువారం తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం కౌశిక్‌రెడ్డిని పట్టణంలోని ఆయన నివాసంలో కలిసి తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామి చిత్రపటం, లడ్డూను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు పంజాల కుమారస్వామిగౌడ్, కొలిపాక సమ్మయ్యముదిరాజ్, మక్కపెల్లి రమేశ్‌యాదవ్, బుర్ర కుమార్‌గౌడ్, మొలుగు అనిల్, రొంటాల రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన మహిళలు

జమ్మికుంట, నవంబర్ 24: మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు బీజేపీ నాయకురాలు ఆరెల్లి సంధ్య ఆధ్వర్యంలో స్థానిక 20మంది మహిళా నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేశారు. బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు టంగుటూరి రాజ్‌కుమార్, బీఆర్‌ఎస్ యూత్ నియోజవర్గ ఇన్‌చార్జి తొగరు శివకృష్ణ సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయకులు గులాబీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన మహిళలు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై బీఆర్‌ఎస్‌లో చేరామని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డిని గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం అభ్యర్థి కౌశిక్‌రెడ్డి కోసం వార్డులో ప్రచారం చేశారు. ఇక్కడ బీఆర్‌ఎస్వీ పట్టణాధ్యక్షుడు కొమ్ము నరేశ్, యూత్ నాయకులు ప్రతాప్, అశోక్, సరోజన, సంధ్య, వనమాల, లక్ష్మి, రమ్య, లావణ్య, సరోజన, శారద, లక్ష్మి, స్వరూప, అనురాధ తదితరులున్నారు.



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు